TIMES OF VARTHA (03-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/5/2024 5:52 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ గురువారం, 05 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 120 పేజీలు 08 వెల : 6/-


## 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సమావేశాల్లో పలు అంశాలు చర్చించనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై అధికారికంగా ప్రకటన వెలువడినా ఎన్ని రోజులు సమావేశాలు నిర్వహిస్తారనేది ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న బీఏసీ సమావేశంలో నిర్ణయం ఉంటుంది. ఇప్పటికే జనవరి సంక్రాంతి తరువాత రైతు భరోసా వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అయితే అందుకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం కూడా ఇప్పటికే పలు అంశాలతో కూడిన నివేదిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ అంశాలను అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా అర్హులైన రైతులకే దక్కేట్లు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ బిల్లును సైతం ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. కొత్తగా తీసుకురానున్న ఆర్వోర్ చట్టంతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కులగణన సర్వే ద్వారా వచ్చే గణాంకాలను అసెంబ్లీలో పెట్టి చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం




8లో..

## అప్పులపై అడ్డగోలు అబద్ధాలు

- ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పడంలో రాటుదేలారు
- ప్రభుత్వం ప్రతి నెలా రూ.6500 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నారన్నది పచ్చి అబద్ధం
- తెలంగాణ అప్పులకు ప్రభుత్వం చెల్లిస్తోన్న వడ్డీ రూ.2900 కోట్లు మాత్రమే
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై త్వరలో రాహుల్ గాంధీకి లేఖ రాస్తా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 7లక్షల కోట్లు అప్పు అని దుష్ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు చెప్పడంలో సీఎం రాటుదేలి పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆయన నోటివెంట ఎప్పుడూ అబద్ధాలే వస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం కొలువుతీరి ఏడాది పూర్తయినా ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. అబద్ధాలతో సీఎం తన మంత్రివర్గ సహచరులను, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అప్పులకు తన ప్రభుత్వం ప్రతి నెల రూ.6500 కోట్ల వడ్డీ చెల్లిస్తోందని సీఎం చెబుతున్నారని, అది కూడా పచ్చి అబద్ధమని అన్నారు. తెలంగాణ అప్పులకు ప్రభుత్వం చెల్లిస్తోన్న వడ్డీ రూ.2900 కోట్లు మాత్రమేనని ఆర్బీఐ డాక్యుమెంట్‌లు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏప్రిల్ నుంచి అక్టోబర్ చివరి వరకు ప్రభుత్వం వడ్డీల రూపంలో కేవలం రూ.2164 కోట్లు మాత్రమే చెల్లించినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేస్తోందని కేటీఆర్ అన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి ముందుగా తన ప్రవర్తనను మార్చుకుని, తెలంగాణ ప్రజలను అయోమయానికి గురిచేయడం మానుకోవాలని సూచించారు.

మిగతా 8లో..



- ఒక్క రోజులోనే అద్భుతాలు సృష్టిస్తామా కేసీఆర్?
- పెళ్లి చేయగానే పిల్లలు పుడతారా?
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం పెద్దపల్లి 'యువ వికాసం'లో సీఎం
- 9వేల మందికి ఉద్యోగ నియామక పత్రాల అందజేత
- రూ.1024 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఏడాదిలో 55 వేల ఉద్యోగాలిచ్చాం

### పదేళ్లలో మీరు చేయనిది.. పది నెలల్లోనే.. ప్రజా ప్రభుత్వంలో చేసి చూపించాం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఏర్పడ్డాక గత ప్రభుత్వం పదేళ్లలో చేయనిది.. తాము ప్రజా ప్రభుత్వంలో పది నెలల్లో చేసి చూపించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏడాదిలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 11 ఏళు ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ ఇన్ని ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో ఇలా ఇచ్చినట్లు నిరూపిస్తామంటే తెలంగాణ ఉద్యోగులను అక్కడికి తీసుకువస్తానని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సవాల్ విసిరారు. వారు కూడా వస్తానంటే విమాన చార్జీలూ చెల్లిస్తానన్నారు. తమ ప్రభుత్వంలా రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశారా? అని, చేస్తే లెక్కలు తీయాలని అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ వికాసం బహిరంగ సభకు సీఎం హాజరయ్యారు. పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపో, రూ.1024.90 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు వేదిక మీద నుంచే శంకుస్థాపన చేశారు. 9వేల మంది గ్రూప్-4, అసిస్టెంట్ సివిల్ సర్జన్లు, సింగరేణి ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఏజెన్సీలతో ఒప్పందం చేసుకుని, డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ తెలంగాణ, సీఎం కప్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కేసీఆర్ అన్ని వర్గాలనూ నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తాము పది నెలల్లోనే రుణమాఫీ, ఉద్యోగాలు, రైతులకు బోనస్, మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చామని వివరించారు. ఇవన్నీ కేసీఆర్ చేసి ఉంటే తాము అధికారంలోకి వచ్చే వాళ్లమా? అని ప్రశ్నించారు. "ఒక్క రోజులోనే అద్భుతాలు సృష్టిస్తామా? అప్పుడే అంత ఆత్రుత ఎందుకు? కేసీఆర్ పదేళ్లలో మహిళలను అవమానపరిచారు. వాళ్లు ఎలా ఉన్నారని కూడా అడగలేదు. మేం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. వచ్చే ఎన్నికల్లో మీ కోటి ఓట్లు మాకు పడితే మళ్లీ గెలుపు ఖాయం. బీఆర్ఎస్ మళ్లీ లేవదు" అని సీఎం రేవంత్ అన్నారు.

#### చిన్నారెడ్డితో తెలంగాణ ఉద్యమం


"కరీంనగర్ అంటే 2004లో సోనియాగాంధీ ఇచ్చిన మాట గుర్తుకు వస్తుంది. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, 60 ఏళ్ల పోరాటం, ఉద్యమకారుల ప్రాణత్యాగాలను సోనియా గుర్తుంచుకుని తెలంగాణ ఇచ్చారు. 2001లోనే చిన్నారెడ్డి ఎన్ని అవాంతరాలు వచ్చినా కూడా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. ఆ ఉద్యమం కొద్ది కొద్దిగా పెరిగి ఉగ్రూతలూగింది. సింగరేణి ఉద్యోగాల కోసం మొదలైన పోరాటం తెలంగాణ ఉద్యమానికి దారి తీసింది. సాయుధ పోరాటం చేస్తే రాజ్యమే పోయి రాష్ట్రం వచ్చింది. 1969లో ఉద్యోగులతో పోరాటం మొదలయిరది" అని సీఎం అన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు పదేళ్లు పాలించిన కేసీఆర్ ఏమీ చేయలేదని ఆరోపించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేసీఆర్ మాత్రం ఎకరం పొలంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని ఎద్దేవా చేశారు. రైతాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వం లక్షా 2 వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కూలిపోయిందన్నారు. "కేసీఆర్ ఇంట్లో పడుకొని ఇద్దరిని ఊరి మీదకు వదిలితే, వాళ్లు అచ్చోసిన ఆంబోతుల్లా మాట్లాడుతున్నారు. రాళ్లు విసిరి.. చెట్లలో దాక్కుంటున్నారు. మేం ఏమి చేశామో, మీరేమి చేశారో చర్చించుకుందాం అసెంబ్లీ రమ్మంటే ఎందుకు రావడంలేదు? కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించాం" అని రేవంత్ తెలిపారు. గతంలో ఐకేపీ కేంద్రాలు తెరవమంటే ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని, వరి వేస్తే ఉరి వేసుకోవాలని అని కర్కశంగా చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. సన్న ధాన్యం పండిస్తే రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఐదు రోజుల్లో ఇచ్చామన్నారు. కేసీఆర్ రైతుబంధు ఎగ్గొడితే తాము రూ.7,625 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే వరకు విశ్రమించబోమని తెలిపారు. సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీలో బస్సులను పెట్టిస్తామన్నారు.

#### ఇంజనీరింగ్, లా కాలేజీ మంజూరు..

శాతావాహన విశ్వవిద్యాలయానికి ఇంజినీరింగ్, లా కళాశాల మంజూరు చేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. మంథని ప్రాంతానికి

మిగతా 8లో..

## భూప్రకంపనలు..



- భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.3గా నమోదు
- మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఒకే సమయంలో కంపించిన భూమి
- భూకంప దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్నిచోట్ల భూమి కంపించినప్పటి దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ దాదాపు ఒకే సమయంలో భూమి కంపించింది. ఉదయం 7.27 నిమిషాలకు దాదాపు 3 నుంచి 5 సెకన్లపాటు భూమి కంపించింది. ఇండ్లల్లోని సామగ్రి కింద పడింది. ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొన్ని సెకన్లపాటే ఉండటంతో దాని తీవ్రత ఎవరికీ అర్థం కాలేదు. ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. అక్కడి నుంచి 225 కిలోమీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొన్ని సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాంనగర్, హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి, గొల్లపల్లి, నర్సింగాపూర్, చెన్నూర్, లక్షెట్టిపేట, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్, ఉట్నూర్, బేల మండలం సాంగిడి, నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి, కాగజ్‌నగర్‌లోని భట్టుపల్లి, కాపువాడ ప్రాంతాల్లో 2 నుంచి 3సెకన్ల పాటు భూమి కంపించినట్టు స్థానికులు చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో భూమి కంపించినప్పుడు పాత ఇండ్లకు పగుళ్లు వచ్చాయి. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ.. తాను పడుకున్న మంచం ఒక్కసారిగా కుదుపుకు గురైనట్టు చెప్పారు. ఇదే సమయంలో వంట సామాన్లు కింద పడ్డాయని తెలిపారు. ఇంటి గోడలు పగుళ్లు వచ్చాయని చెప్పారు. ముదిగొండ, గోకినేపల్లి, మాదాపురం తదితర గ్రామాల్లో కొన్ని సెకండ్లపాటు భూమి కంపించింది. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ ఇల్లు భూకంపానికి దెబ్బతిన్నదనీ, పరిహారం ఇప్పించాలని తహసీల్దార్ వనజకు వినతిపత్రం ఇచ్చారు. ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయనీ, సామాన్లు కిందపడి నష్టం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో భూమి కంపించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. చంద్రుగొండ, బూర్గంపాడు, పికపాక, కొత్తగూడెం మండలాల్లో నాలుగు సెకండ్ల పాటు భూమి కంపించింది. సిద్దిపేట పట్టణం, కోటిలింగాల దేవాలయ ప్రాంతం, శ్రీనగర్ కాలనీల్లో, బీజేఆర్ చౌరస్తా ప్రాంతంలో ఉదయం కొన్ని సెకండ్ల పాటు భూకంపం వచ్చినట్టు స్థానికులు తెలిపారు. నంగునూరు, కోహెడ మండలాల్లో భూమి కంపించింది. హైదరాబాద్‌లోనూ భూకంపం సంభవించింది. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, మధురానగర్, సరూర్‌నగర్, లాలాపేట్ సూరారం, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, యూసఫ్‌గూడా, బి.యన్.రెడ్డినగర్, ఉప్పల్, మేడ్చల్, ఖైరతాబాద్, బండ్లగూడలో భూమి కంపించింది. ఇండ్లలోని వస్తువులు కింద పడిపోయాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.

మిగతా 8లో..

## సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం పల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అచ్చన్ పల్లి శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో గల ఖాళీ స్థలాన్ని చూశారు. 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అనువుగా ఉన్నట్లు అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. 20 గుంటల భూమిని సబ్ స్టేషన్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట ట్రాన్స్కో డీ ఈ ముక్త్యార్,తహసీల్దార్ విట్టల్,కౌన్సిలర్లు శరత్ రెడ్డి, నాయకులు గంగశంకర్, నాగేశ్వర్ రావు, పులి శ్రీనివాస్, కార్యకర్తలు, ఉన్నారు.

## యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ


భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి కుమార్ చేతులమీదుగా యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో పాలకవర్గాలు స్వతంత్రం వచ్చిన నాటి నుంచి క్రమక్రమంగా ప్రభుత్వ విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థలను ప్రాథమిక పాఠశాల నుంచి యూనివర్సిటీల వరకు కార్పొరేట్ తబేదారుల చేతుల్లో పెడుతున్నారన్నారు. అదే విధంగా కేంద్ర,రాష్ట్రాల జాబితాలో ఉన్న విద్యను క్రమక్రమంగా కేంద్రం చేతిలోకి తీసుకొని అఖిలభారత స్థాయిలో కామన్ ఎంట్రెన్స్ టెస్టులు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల కష్ట పడి, చెమటోడ్చి సంపాదించిన డబ్బును లక్షలాది రూపాయలు చెల్లించి కోచింగ్ సెంటర్లకు పంపించడం, అక్కడ ఒత్తిడికి తట్టుకోలేక బావి





భారతపౌరులుగా ఎదగవలసిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలకు కొమ్ము వాస్తు, ప్రభుత్వ విద్యను నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించడంలో పూర్తిగా విఫలం అయ్యావన్నారు. అలాగే భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ 1984 ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిందని, సమస్యలపై ఇతర రాజకీయ సామాజిక అంశాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నారు. అలాగే భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ అఖిల భారత మహాసభలు ఈ నెల 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రం గా నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలో విద్యా రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపకల్పన చేయబోతున్నామన్నారు. ఈ మహాసభలను విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూనే, ఉజ్వల భవిష్యత్తుకై కష్టపడి చదువుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వేణు, బాపురావు, నగర నాయకులు పవన్, నిఖిల్, వరదరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తాండ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైనటు వంటి సంత్ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామారావు మహారాజ్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు పులి శ్రీనివాస్, రాంమోహన్, నరేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థి బంధువుల నిరసన...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లికి చెందిన జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులపై నిజామాబాద్ కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధుల బృందం బెదిరింపులకు పాల్పడినట్లు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాకతీయ విద్యాసంస్థలపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలంటూ జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులను పాఠశాల ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడినట్లు భాధిత బంధువులు వెల్లడిస్తున్నారు. దీంతో జశ్విత్ రెడ్డి మేన మామలు పాఠశాల సిబ్బంది తీరుపై మండిపడుతూ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో అస్వస్థతకు గురైన బాబును తల్లిదండ్రులు వారి చేతులపై ఆసుపత్రికి తీసుకువెళ్తే సిబ్బంది ఎందుకు స్పందించలేదని, బాబు చనిపోతే యాజమాన్యం ఎందుకు స్పందించలేదని మండిపడ్డారు. కనీసం ఆసుపత్రికి వచ్చి పరామర్శించిన పాపాన పోలేదని వాపోయారు. కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం నిర్లక్ష్యమే బాబు మృతికి కారణమని జశ్విత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భాధిత కుటుంబ సభ్యులు 100కు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి బోధన్ పట్టణ పోలీసులు చేరుకుని విద్యాసంస్థల ప్రతినిధులను ఠాణా కు తరలించారు. భాధిత



కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటనారాయణ వెల్లడించారు.

## విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాకతీయ విద్యాసంస్థలలో చదువుతూ మృతి చెందిన జశ్విత్ రెడ్డి కుటుంబాన్ని బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఆచన్ పల్లిలోని విద్యార్థి నివాసంలో వారి తండ్రి భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. విద్యార్థి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతి చెందాడని విద్యార్థి కుటుంబ సభ్యులు కంటతడి పెట్టుకున్నారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగ శంకర్, రైస్ మిలర్స్ అసోసియేషన్ నాయకులు సాంబిరెడ్డి, యకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఆర్మూర్ మండలం పిప్రి సమీపంలోని ఆర్మూర్, వేల్పూర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న గురుకులాలను వేర్వేరుగా సందర్శించి వసతి సదుపాయాలు పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, కూరగాయలు, కోడిగుడ్లు, వంట నూనె, పప్పు దినుసులు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారంగానే ఉన్నాయా..? అని తనిఖీ చేశారు. ఆర్మూర్ ఎంఎల్ఎస్ పాయింట్ నుండి సరఫరా అవుతున్న సన్నబియ్యం నాణ్యతలో ఏమైనా తేడా ఉంటోందా అని మెస్ ఇంచార్జ్ లను ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు లేవని, నాణ్యమైన బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. భోజనం వండడానికి ముందే ప్రతి రోజు సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. ఆహార పదార్థాలను స్టీల్ డబ్బాలలో భద్రపర్చి, వాటిపై తప్పనిసరిగా మూతలు భిగించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఉదయం, సాయంత్రం సమయాలలో అల్పాహారం, స్నాక్స్ అందించాలని సూచించారు. విజయ డైరీ పాలను వినియోగించాలని, రాత్రి సమయంలో ఏ.ఎన్.ఎం, వాచ్ మెన్ తో పాటు పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వసతి గృహంలోనే బస చేయాలన్నారు. నీటి సంపు, వాటర్ ట్యాంక్ లను పరిశీలించి, మిషన్ భగీరథ నీళ్లు సరఫరా అవుతున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, రెండు గురుకులాల్లోనూ ఆర్.ఓ వాటర్ ప్లాంట్లు లేవని నిర్వాహకులు తెలుపగా, వాటిని ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ తహశీల్దార్ గజానన్, గురుకుల పాఠశాలల నిర్వాహకులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా యగ్నేష్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గంగోని యగ్నేష్ ఎన్నికయ్యారు. ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించిన ఓటింగ్లో యగ్నేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యగ్నేష్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను గ్రామ గ్రామాన పటిష్టం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో వివరిస్తానని అన్నారు. బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాలలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామంలో చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున ఆధ్వర్యంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు నివాసం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కసతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి మల్లు నందిని విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,కిలారు మనోహర్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మాజీ ఎంపిటిసిలు బొర్రా ప్రసాద్, ఓర్సు వీరభద్రం,ఆవుల నాగేశ్వరరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకంచిమూర్తిరామకృష్ణ ,చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్,నాయకులు ఆలస్యం బసవయ్య, బాబు, నాగులంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ నాయకులు కాసాని బాల కుమార్ గౌడ్, బైరు వెంకటేశ్వర్లు ,లెనిన్,శ్రీరాముల నాగేశ్వరరావు, మడిపల్లి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా విపుల్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విపుల్ గౌడ్ ను నియమించారు. విద్యార్థి దశలో 2009 సంవత్సరంలో రాజకీయాల్లో అడుగుపెట్టి బీసీ విద్యార్థి సంఘం కళాశాల అధ్యక్షునిగా (2009), ఎన్ ఎస్ యు ఐ కళాశాల అధ్యక్షునిగా (2010), జిల్లా ఉపాధ్యక్షునిగా (2011), జిల్లా అధ్యక్షునిగా (2014), కాంగ్రెస్ పార్టీ "శక్తి ప్రాజెక్ట్" జిల్లా భాద్యునిగా (2016), ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శిగా (2017), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 2019 నుంచి 2024 వరకు పనిచేశారు. ప్రస్తుతం జరుగుతన్న యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా పోటీ చేస్తున్నారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇలాంటి వాళ్ళకు కాంగ్రెస్ పార్టీ లోని ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ ఒక గొప్ప రాజకీయవేదిక విపుల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విపుల్ గౌడ్ ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మండల ప్రజలను హడలెత్తించిన భూప్రకంపనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల ప్రాంతంలో భూమి ప్రకంపనం చెందినది. ముఖ్యంగా నాగులవంచ, నామవరం ,వందనం, బసవపురం గ్రామాల్లో ప్రకంపనత్రీ వ్రత కొంచెం ఎక్కువగా ఉన్నది . కిటికీలు కొట్టుకోవడం, మంచాలు పైకి ఎగిరి పడటం, రేకులు పెద్దపెద్ద శబ్దాలను చేయటం జరిగినది. దీంతో ఒక్కసారిగా ఇంట్లో ఉన్న ప్రజలు బయటికి పరుగులు తీశారు. మండలంలో ఎక్కడ చూసినా భూప్రకంపన త్రీ వ్రతపై చర్చ జరుగుతున్నది.

## అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పుట్టినరోజు వేడుక



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకను చింతకాని మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్ కే పాషా ఆధ్వర్యంలో చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మసీద్ నివాసంలో ఘనంగా నిర్వహించారు .కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకుంటు నందిని గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించవద్దు

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించవద్దని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మార్నింగ్ వాక్ లో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని యాపల్ ప్రాంతంలో మార్నింగ్ వాక్ లో పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం పట్టణం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
05-12-2024



# మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.2500 ఇవ్వాల్సిందే

**మహాలక్ష్మీ కింద రూ.2500 ఇవ్వడంతో పాటు గత 12 నెలల కాలానికి బాకీ పడ్డ రూ.30 వేలు చెల్లించాలి**

**రేవంత్ సీఎం అయిన తర్వాత 6 నెలల పాటు ఒక్క ప్రాజెక్టులో స్పూన్ మట్టి కూడా తియ్యలేదు**

**నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు..**

**ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తేవాలి**

**రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు**

**తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం కాదు... మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి**

**తెలంగాణ జాగృతి ఉమ్మడి వరంగల్, నిజామాబాద్ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు. బుధవారం తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు. ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని స్పష్టం చేశారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సీఎం బాకీ ఉన్నారు. రూ.2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదన్నారు. ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ.24 వేలు సీఎం బాకీ పడ్డారని ప్రశ్నించారు. వీటన్నింటిపై మనం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించిన వాళ్లవుతారని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు కాదా..? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నాను అని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. ఏ హాస్టల్ లో ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగి చనిపోయినా అక్కడికి వెళ్లి ఆ అన్యాయాన్ని ప్రశ్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా వస్తున్న సామాజిక మార్పులను పరిగణలోకి తీసుకొని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం అంశాన్ని తీసుకున్నాము అని వ్యాఖ్యానించారు. గతంలో ప్రారంభించిన కార్యచరణను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. అనేక వర్గాల నుంచి తమకు మద్దతు వస్తోందని చెప్పారు. కేసీఆర్ స్పూర్తితో, ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అనేక సామాజిక అంశాలపై తెలంగాణ జాగృతి ఉద్యమించిందని తెలిపారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం పోరాడి సాధించామని గుర్తు చేశారు. 16 రాజకీయ పార్టీలను ఒప్పించి మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడానికి కృషి చేశామని స్పష్టం చేశారు.

## ఘనంగా నందినమ్మ జన్మదిన వేడుకలు

**నందినమ్మ ప్రస్తుత తరానికి ఒక స్ఫూర్తిదాయక నాయకురాలు: బీపీ నాయక్**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కమల్లు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక మండల కేంద్రంలో బుధవారం నాడు కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ , సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లుల సంయుక్త ఆధ్వర్యంలో వందలాదివ ందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో మరియు ఖమ్మం బోనకల్ కూడలి లో అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు సేవా కార్యక్రమాలు చేస్తూ, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటూ మా అందరికీ తల్లి సమానురాలైన నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అత్యంత సంతోషంగా ఉందని, ఈరోజు మా అందరికీ పండుగ రోజుని, ప్రస్తుత తరానికి తనొక స్పూర్తిదాయక నాయకురాలని, మమ్మల్ని అందరినీ నడిపించేటప్పుడు తను ఒక తలైవి. మమ్మల్ని అందరినీ ప్రేమించేటప్పుడు తను ఒక తల్లివి అని ప్రజలందరూ చెప్పడం వారి పట్ల ప్రేమ, ఔదార్యాన్ని తెలియజేస్తుంది అన్నారు. రాబోయే ం రోజుల్లో వారు మరింత చురుకుగా అత్యంత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల కోసం పోరాటానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిసిసి కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీను, మాజీ సర్పంచ్ సైదా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భద్ర నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, భట్టి,నందినమ్మ అభిమానులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో నందిని జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి,మధిర శాసనసభ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పుట్టినరోజు సందర్భంగా మండలం కేంద్రంలో గల వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నందిని పుట్టినరోజు సందర్భంగా బ్రెడ్డు,పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వేలాద్రి ఎస్ కే బడే మాట్లాడుతూ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేసే భట్టి సతీమణి నందినమ్మ జన్మదిన వేడుకలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ బడే, యంగల గౌతమ్,షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి కోసమే మాలలను రెచ్చగొడుతున్న ఎమ్మెల్యే వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మంత్రి పదవి కోసమే చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాల కులస్తులను రెచ్చగొడుతున్నాడని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ ఆరోపించారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే వివేక్ మాలలను రెచ్చగొడుతూ, తన రాజకీయ పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో, చెన్నూరు శాసనసభ పరిధిలో ఎవరు మాలలు పోటీ చేసిన, మాదిగల ఓట్లు వేసి గెలిపించారని, అది గుర్తుంచుకోవాలని సూచించారు. విద్య, ఉద్యోగాల్లో వెనుకబడ్డ మాదిగలను అభివృద్ధిలోకి తేవాలన్న ఉద్దేశ్యంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికారని, చివరికి సుప్రీంకోర్టు సైతం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఎక్కడ, ఎప్పుడు మాలలను విమర్శించడంలేదని, అందరం ఒకటేనని గుర్తుంచుకోవాలని సూచించారు. చెన్నూర్ లో వివేక్, బెల్లంపల్లిలో వినోద్ వీరిద్దరూ ఏ ఒక్క మాల కులస్తుని ఎదగకుండా అడ్డుపడుతున్నారని, మాల కులస్తులు ఆలోచించుకోవాలని తెలిపారు. చెన్నూరులో, బెల్లంపల్లిలో ఎక్కువ శాతం ఉన్న నేతకానిలు ఎస్సీ వర్గీకరణను హర్షిస్తున్నారని, కానీ ఒక మాలలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున ఖర్గే సైతం వరంగల్ సభలో వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారని, ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అన్ని రాష్ట్రాల కంటే ముందే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పడం హర్షణీయమని తెలిపారు . దేశవ్యాప్తంగా వివేక్ కుటుంబం రాజకీయాలలో తిరుగుతూ, డబ్బులు ఆస్తులు పెంచుకుంటున్నారే తప్ప, దళితుల కోసం వారు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగకు ఎన్నో రాజకీయ పార్టీలు అవకాశాలు ఇచ్చిన ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాజ్యసభ లాంటి పదవులను సైతం ఆయన విస్మరించారని, అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి వివేక్ లేదన్నారు . దళితుల కోసం ఏనాడు పట్టించుకోని కాకా కుటుంబం, ఆస్తులు పెంచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, ఏ ఒక్క దళితునికి సహాయం చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఇప్పటికైనా వివేక్ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని, మాదిగ, మాలలు అందరు ఒకటేనని, వారి మధ్య చిచ్చు పెట్టవద్దని సూచించారు. వివేక్ కు ధైర్యం ఉంటే, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మళ్లీ ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి కోసం ఎస్సీ లలో చిచ్చు పెట్టడం వివేక్ మానుకోవాలని, లేకపోతే చెన్నూరు నుంచి తరిమికొడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జీడి సారంగం, మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, నాయకులు జిలకర శంకర్, ఆసంపల్లి అఖిల్, సంగి రవి, నందిపాట రవి, గొల్లపల్లి ఓదెలు, మిట్టపల్లి బాపు, అయిందాల సదయ్య, చిలుముల కుమార్, తైదాల జంపన్న, సప్పిడి నరేష్, సిరికొండ రవి, రత్నం మొగిలి, సిరికొండ రాజేందర్, ఆసంపల్లి అనిల్, ఆసంపల్లి ప్రమోద్, ప్రసాద్, కిషోర్, నాగేష్, విజయ్, భాస్కర్, మదన్, రాంచందర్ పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే - 2024



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం



3, 6 మరియు 9 తరగతుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల అంచనాకై పరఖ్ సంస్థ ఆధ్వర్యములో జిల్లాలో నిర్వహించిన ఎంపిక చేయబడిన అన్నిపాఠశాలల్లో విజయవన్తంగా నిర్వహించబడినది. కార్యక్రమమును కేంద్రప్రభుత్వ అబ్జర్వర్ గ నియమించబడిన సందీప్ తివారి పర్యవేక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ , అకడమిక్ మోనిటరింగ్ అధికారి రవి కుమార్, డీసీఈబీ కార్యదర్శి నారాయణ, ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ , జిల్లా కో ఆర్డినేటర్ ఎం.పి . రాజన్ జిల్లాలోని వివిధపాఠశాలలను సందర్శించి , పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. 3 వ తరగతి లో 40 పాఠశాలల్లో 747 మంది విద్యార్థులు, 109 మంది ఉపాధ్యాయులు .6 వ తరగతి లో 30 పాఠశాలల్లో 738 మంది విద్యార్థులు, 93 మంది ఉపాధ్యాయులు. 9 వ తరగతి లో 37 పాఠశాలల్లో 919 మంది విద్యార్థులు, 137 మంది ఉపాధ్యాయులు సర్వే లో పాల్గొన్నారు. మొత్తం సర్వే జరిగిన తరగతులు 107పాల్గొన్న విద్యార్థులు 2,404

# పెద్దపల్లికి తరలిన ఐఎన్టియుసి శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పెద్దపల్లిలో నిర్వహిస్తున్న యువ వికాసం బహిరంగ సభకు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టియుసి శ్రేణులు యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని తెలిపారు. యువ వికాసం బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఇటీవల నిర్వహించిన నియమకాల్లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, యూనియన్ కేంద్ర కమిటీ, ఏరియా కమిటీ, పిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్కే ఎన్నిక

**732 ఓట్ల ఆదిక్యంతో గెలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాతర్లపాడు గ్రామానికి చెందిన కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే ) 732 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో ఆర్కే భారీ మెజార్టీతో గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆర్కేను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ కన్నెబోయిన గోపి , మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగార్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి పలు అనుబంధ సంఘ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ తన మీద నమ్మకంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.భట్టి విక్రమార్క కి ,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతానని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
05-12-2024
4

# గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి



**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరిధిలో డిసెంబర్ 15, 16న నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సూచించారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రీజనల్ కో-ఆర్డినేటర్లు, ఏఆర్సి లు, సిఎస్ లు, ఏసిఎస్ లు, పరిశీలకులు, రూట్ అధికారులకు గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ డిసెంబర్ 15, 16న జరుగనున్న గ్రూప్-2 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్య పర్యవేక్షకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సూపర్వైజర్లు, శాఖ అధికారులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య, పోలీసు సిబ్బంది, త్రాగునీరు, మూత్రశాలలు, కనీస వసతులు కల్పించడం జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా సౌకర్యాలు కల్పించడంతో పాటు విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది పరీక్ష నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల వసతి గృహాలపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించకుండా, భయంతో గురుకుల పాఠశాలలు, వసతి గృహాల పై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు అని, దుర్మార్గమని బిఆర్ఎస్, బిఆర్ఎస్వీ నాయకులు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లి శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గురుకుల బాట జిల్లా ఇంచార్జ్ సి చైతన్య పరిశీలనలో పట్టణంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించే ప్రయత్నం చేశారు. కానీ హాస్టల్ లోకి వెళ్లేందుకు అనుమతి లేదంటూ, హాస్టల్ తాళాలకు గేట్లకు తాళాలు వేయడంతో బిఆర్ఎస్, బిఆర్ఎస్వి నాయకులు హాస్టల్ గేటు ముందు బైఠాయించి, ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, పార్టీ యువజన, విద్యార్థి సోషల్ మీడియా నాయకులు బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, నాయకులు ఎండి ముస్తఫా, దాసరి నవీన్, బెల్లం అశోక్, సీపెల్లి సాగర్, అఖిలేష్ పాండే, అందె శ్రీకాంత్, రామ్ శేఖర్, తోట సన్నీ, ఎండి ఇమ్రోజ్, సంపత్, బిఆర్ఎస్ పట్టణ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి, తిరుపతి, సుధాకర్, తొగరి లింగమూర్తి, సంగర్తి సంతోష్, శేఖర్ యాదవ్ లు పాల్గొన్నారు.

## నందిని అమ్మకుశుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
ప్రగతి భవన్లో మల్లు నందిని అమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సుమన్ టీవీ దూసరి నేతాజీ.

## వృత్తి విద్యా కళాకారులు దరఖాస్తులు చేసుకోండి



టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్
తెలుగు సంస్కృ సాహితి సేవా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఒకట. వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని. వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారు జాతీయ నవ స్ఫూర్తితో. మరియు అన్ని రంగాల కళాకారులను గుర్తించే విధంగా. ఏర్పాటు చేస్తున్నామని. సీనియర్ జర్నలిస్ట్ ఉత్తమ జాతి అవార్డు గ్రహీత ఆర్.బి రాములు విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. జనవరి 19 2025 లో తెలుగు సంస్కృతి సాహితీ సేవాదష్ట వారి ఒకటవ వార్షికోత్సవం విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగింది. నంది. స్వర్ణ కంకణం. ఐరావతం. కామదేవు. లైఫ్ టైం. ఆచివెంట్. లెజెండరీ. పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోగలరన్నారు. జర్నలిజం . సామాజిక సేవా కార్యక్రమాలు. ఆధ్యాత్మికం. రంజు వావిద్యం. సాహిత్యం . రచన. కవులు కళాకారులు. సంగీతం. నృత్యం. భరతనాట్యం. కుంచపూడి. కోలాటం. చిత్రలేఖనం. శిల్పా నాటకం. జానపదం. మిమిక్రీ .అవధానం విద్యా వైద్యం. ఇంద్రాజాలం. హరికథలు బుర్రకథలు రంగస్థల కళాకారులు యోగ డెవలప్ హార్మోనియం భజన కల సామాజిక సేవ క్రీడలు పర్యావరణ పరిరక్షణ గ్రామీణ అభివృద్ధి పరిచే యువజన సంఘాలు మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం శ్రమతో కూడిన పనిని తమ ఆటపాటలతో చేస్తూ జీవనం సాగిస్తున్నారు కళాకల కోసం కాదు కళా ప్రజల కోసమని గొంతెత్తి చాటించేలా కళాకారులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి యొక్క ప్రతిభను గుర్తించి వారికి ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు దేవరకొండ నాగేశ్వరరావు. బట్టు శ్రీనివాస్ రావు తెలియజేయడం జరిగింది దరఖాస్తు చివరి తేదీ పది ఒకటి 2005లోగా దరఖాస్తు 99 8527 5385. 73 82 59 28 52 చేసుకొని ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు యాజమాన్య సంస్థ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సింగం కృష్ణ సూర్యుడు దినపత్రిక మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి ఎండి కైసర్, టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ శ్రావణ్ కుమార్, రాయల్ పోస్టు రిపోర్టర్ పల్లె వెంకటరెడ్డి, చిలుకూరి శ్రీనివాస్, సుధాకర్. పిట్ట కృష్ణ, సుక్క ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# యువ వికాసంతో నిరుద్యోగ యువతకు ఉపాధి

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
ప్రభుత్వం యువ వికాసం పథకంతో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఫోటో రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు లతో కలిసి జిల్లాలో గ్రూప్-4 లో అర్హత పొందిన అభ్యర్థులతో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి బస్సులలో బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబా వత్ మోతిలాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం యువ వికాసం పథకంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా చేపట్టిన గ్రూప్-4 నియామకలో ప్రభుత్వ ఉద్యోగానికి జిల్లాలో 316 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. అర్హత పొందిన అభ్యర్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా నుండి 7 బస్సులు ఏర్పాటు చేసి, అభ్యర్థులతో హాజరవుతున్నావన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రూప్-4 అభ్యర్థులు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా మెగావత్ రెడ్యా నాయక్

**ఉపాధ్యక్షులుగా మెరుగు యాదగిరి**





టైమ్స్ ఆఫ్ వార్త -మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్
కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఎన్నికలలో నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులుగా మెగావత్ రెడ్యా నాయక్ విజయాన్ని సాధించారు. మండల ఉపాధ్యక్షులుగా మెరుగు యాదగిరి,విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఎన్నికలలో ఓట్లు వేసిన యువతకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తమను గెలిపించిన యువతకు సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## గురుకులం, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలను పరిశీలన

**బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుకుల బాట ఇంచార్జ్ తుంగ బాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ తూప్రాన్ పేట గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి పరిస్థితులను అక్కడ స్థితిగతులని తీసుకుకోవడానికి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల కి వస్తే కనీసం లోపటికి రాకుండా మాకు పైనుండి ఆర్డర్స్ ఉన్నవి మీరు పర్మిషన్ తీసుకుంటే తప్ప మిమ్మల్ని లోపటికి పంపించామని గేట్లకు తాళాలు వేసి పిల్లలను లోపలనే బంధించి వాళ్ళని కలిస్తే వారి యొక్క సమస్యలు చెప్తారని దాని వల్ల నష్టం చేకురుతది అనేటువంటి దురుద్దేశంతోనే సంక్షేమ హాస్టల్లో దగ్గరికి విద్యార్థి నాయకులను రానీయపోవడం సిగ్గుచేటు.హాస్టల్లో ఉన్నటువంటి పిల్లలు సౌకర్యాలు లేక సతమతమవుతున్నారు. ఎస్సి హాస్టల్ చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది.ఇప్పటివరకు విద్యార్థులకు బూట్లు, చలి కోట్లు, స్పోర్ట్స్ డ్రెస్, బ్యాగ్స్ ఇవ్వలేదు.అత్యంత దయనీయమైన విషయం ఏమిటంటే పిల్లలకి నీళ్లు తాగే - వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉంది.గురుకులాల్లో అన్నీ సక్కగా ఉంటే ఈ భయమెందుకు ?విద్యార్థులకు సరిగ్గా ఆహారం పెట్టడం చేతకాని చిట్టి నాయుడు ఆ విషయం బయటకు రాకూడదని ఇలా నియంతృత్వ పోకడలకు పోతున్నారు అని మండిపడ్డారు.కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, నాయకులు దుబ్బాక ఆకాష్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ కోశాధికారి ఫరాన్, కోల శేఖర్ నోముల సుకుమార్ రెడ్డి, గంగాదేవి శివ, రాజు, నవీన్ ప్రవీణ్ కుమార్ రవి సురేష్ కమలాకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## 10న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముందు దీక్ష**

**వికలాంగులకు 6000 పెన్షన్ వెంటనే అమలు చేయాలి జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ డిమాండ్**

టైమ్స్ అఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముందు దీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం అధ్యక్షులు తుంగ భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచుతామని సంవత్సర కాలం గడుస్తున్న ఇంతవరకు దురదృష్టకరమని ఆవేదన వ్యక్త చేయడం జరిగింది. 2016 వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయడం కోసం వెంటనే మార్గదర్శకాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పెన్షన్ పెంపు కోసం డిసెంబర్ 10న ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత జిల్లా ఉపాధ్యక్షులు పెట్టే శ్యాంసుందర్ జిల్లా కమిటీ సభ్యులు కీసర వెంకటరెడ్డి చౌటుప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల శివయ్య గౌరవ అధ్యక్షులు సంజీవ శంకర్ చౌటుప్పల్ మండల కార్యదర్శి రాయగిరి యాదగిరి మండల నాయకులు బొంతల యాదయ్య పోతగల యాదమ్మ చామట్ల మహేష్ వెలువర్తి నరసింహ

## ఆర్టీసీ టు డిపోలో వనభోజన మహోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు-2 డిపోలో ఉద్యోగులకు, వారి జీవిత భాగస్వాములతో పాటు వారి పిల్లలకు ఆట పాటలతో పాటు కార్తికమాస వనభోజన మహోత్సవాలు నిర్వహించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ నిజామాబాదు టి. జోస్నా తో పాటు శ్రీ. వి. శంకర్, డిప్యూటి రీజినల్ మేనేజర్ (ఎన్), డిప్యూటి రీజినల్ మేనేజర్(ఓ) ఏన్. సరస్వతి అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ పద్మజ, పరమాత్మా అకౌంట్స్ ఆఫీసర్, డిపో మేనేజర్లు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి




### సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో డిపో ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో - 1 ముందు ధర్నా నిర్వహించి, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్త్రీలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమన్నారు. ఈ పథకానికి మహిళల నుండి మంచి స్పందన వచ్చిందనీ, కానీ ప్రయాణికుల రద్దీ పెరుగుతూ వుంటే ప్రభుత్వం బస్సుల సంఖ్య తగ్గిస్తుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని ప్రకటించి, రాష్ట్ర వ్యాపితంగా ఇటీవల 3 వేల బస్సులు తగ్గించడం ప్రభుత్వ కుట్రపూరిత చర్యగా భావిస్తున్నామన్నారు. ఉచిత ప్రయాణం హక్కు తప్ప, బిక్ష కాదని గుర్తించాలన్నారు. ఇప్పటికే చాలా బస్సులు పాతబడి, నిరంతరం రిపేర్లకు గురవుతున్నాయనీ, అదనపు బస్సులు పెంచాల్సిన సమయంలో తగ్గించడం వలన బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. బస్ స్టాండ్లల్లో బస్సులు ఆగక, ఆగినా ఎక్కలేక ప్రయాణికులు సతమతమవుతున్నారు. ఈ పరిస్థితి ఒక చేత్తో రాయితీ ఇచ్చి, మరొక చేత్తో నష్టం చేసేలా కనబడుతున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా మన జిల్లాలో వున్న బస్ స్టేషన్లల్లో కనీస మౌలిక సౌకర్యాలు కరువయ్యాయనీ ఆరోపించారు. స్వచ్ఛమైన తాగునీరు, మలమూత్రశాలలు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఆర్టీసీ పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికుల రద్దీనీ దృష్టిలో పెట్టుకొని, బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న సహాయ కార్యదర్శి సాయన్న నగర కార్యదర్శి ఎం. సుధాకర్ జిల్లా నాయకులు కే. గంగాధర్, డి. రాజేశ్వర్, డి. కిషన్, బి. మురళి, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్ పీ.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, వివిధ ప్రజా సంఘాల నాయకులు మోహన్, సాయి రెడ్డి, అమూల్య, లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6న బహిరంగ విచారణ

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి వినోద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ వారు వెనుకబడిన తరగతుల కులములు, కుల సంఘాల ప్రతినిధుల నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించవలసిన రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి గల అభ్యర్థుల నుండి సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు స్వీకరించేందుకు డిసెంబర్ 6న జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి వినోద్ కుమార్ బుఊ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బిసి కులస్తులు, బిసి కుల సంఘాల నాయకులు ఈ బహిరంగ విచారణకు హాజరై తమ సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు, సలహాలను సమర్పించాలని తెలిపారు.

## పలువురునీ పరామర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో బుధవారం పలువురినిపరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .బీర్కూర్ మండలం తిమ్మాపూర్ వాస్తవ్యులుకామారెడ్డి జిల్లా మాజీ మత్స్యకార సంఘం అధ్యక్షులు సాయిబాబా తల్లి పళ్ళికొండ పోచవ్వ నిన్న అనారోగ్యంతో మరణించారు, విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి సాయిబాబా ని , వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పోచవ్వ చిత్రపటానికిపుష్పాంజలిఘటించి, ప్రగాఢసానుభూతి తెలిపారు.కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు తండ్రి మారుతి ఇటీవలే గుండేపోటుతో మరణించారు. విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సాయిలు ని వారి కుటుంబసభ్యులను పరామర్శించి మారుతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతితెలిపారు .మాజీ ఎంపీటీసీ బన్సి తల్లి కాట్రోత్ ఘంసి బాయిఇటీవలేఅనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కాట్రోత్ ఘంసిబాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు పోచారం వెంట ఉన్నారు.

## కెసిఆర్ సినిమా హీరో రాకేష్‌కు మరకత శివాలయానికి ఆహ్వానించిన చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



కేశవ్ చంద్ర రమావత్ సినిమా (కెసిఆర్) హీరో జబర్దస్త్ రాకింగ్ స్టార్ రాకేష్, నటి సుజాత దంపతులను మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ రాజు స్వామి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చైర్మన్ దయాకర్ స్వామి హీరోకు మరకత శివాలయ చిత్రపటాన్ని బహుకరించి మరకత శివాలయానికి ఆహ్వానించారు. మరకత శివాలయానికి తప్పకుండా వస్తానని హీరో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మధుసూదనా చారి, రిటైర్డ్ డిసిపి సుంకర సత్యనారాయణ ఉన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ తెలంగాణ జట్టుకు జిల్లా క్రీడాకారుడు శశిధర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీధర్ ఎంపికైనట్లు జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ తెలిపారు. ఈనెల 6 నుంచి 8 వరకు కర్ణాటక రాష్ట్రంలోని కుశల్ నగర్ కొడుగు జిల్లాలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కోసం ఎంపికైన తెలంగాణ పురుషుల జట్టుకు తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో సన్నదత శిబిరాన్ని ఈనెల 1 నుంచి 4వ వరకు ఏ ఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నదత శిబిరం నిర్వహించి ముగింపు కార్యక్రమం ఏర్పాటుచేసి తుది జట్టును ఎంపిక చేశారు. తుది జట్టులో నిజామాబాద్ జిల్లా సీనియర్ క్రీడాకారుడు శశిధర్ ఎంపిక కావడం గమనార్హం. శశిధర్ ఎంపిక పట్ల తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వి. వి. రమణ, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉపాధ్యక్షులు కిషోర్, కిషన్, రంజిత్, నరసయ్య, రాజ్ కుమార్, వ్యాయమా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కోశాధికారి రాజేశ్వర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, కార్యదర్శి కృష్ణమూర్తి, తెలంగాణ రెసిడెన్షియన్స్ స్కూల్ డిస్టిక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ, సంఘ సభ్యులు నాగేష్, మాధురి, సురేష్, వినోద్, భాగ్య, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-


త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు హక్కును డిసెంబర్ 9లోపు నమోదు చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి సూచించారు. బుధవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటు హక్కు నమోదు చేసుకుని వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్, డివి దీక్షితులు, సప్పిడి నరేష్, సంజీవరావు, రవి సాగర్, శ్రీకాంత్, చక్రి పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ని వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

### మెక్కా సాయిమాదిగ

### ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖభర్దార్...తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్కా సాయిమాదిగ బుధవారం అన్నారుఈసందర్భంగాఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ..30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ ని వర్గీకరణను వ్యతిరేకించేస్వార్ధపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణమాదిగని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానవ ంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధరా జకీయపార్టీలు, ప్రజా,కుల, విద్యార్థిసంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూవర్గీకరణకుఅనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరెడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారనిఅన్నారు.మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తేజరగబోయే పరిణా మాలకు వారే బాధ్యత వహించాల్సిఉ ంటుందనిహెచ్చరించారు. ఈకార్యక్రమంలో..ఎంఎస్ఎఫ్ బాన్సువాడ ఎస్సీ హాస్టల్ అధ్యక్షులు గంగాధర్ నాయకులు. శ్రీకాంత్. రవి. సాయిలు ,మనోజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి గురుకులంలో సైబర్ క్రైమ్ లపై అవగాహన...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణా రాష్ట్ర బాలికల గురుకుల స్కూల్, కాలేజ్ లో బుధవారం పోలీస్ శాఖ ఆద్వర్యంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ మేరకు స్కూల్లో ఈవ్ టీజింగ్, సైబర్ క్రైం, షీటీమ్స్ వంటి అంశాలతో పాటు ప్రాథమిక,ఉన్నత చదువుల అనంతరం కెరీర్ గైడెన్స్ పై స్టూడెంట్స్ కు అవగాహన కల్పించారు. బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై వివరించారు. సైబర్ నేరగాళ్ల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, షిటీమ్ ఇంచార్జ్ స్రవంతి,స్కూల్ ప్రిన్సిపాల్ గంగాశంకర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## రైతు అవగాహన సదస్సును విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించు అవగాహన సదస్సును మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి బుధవారం ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా భూసార పరీక్ష, భూసారం ప్రాముఖ్యత, నేలల ఆరోగ్యం, నేలల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షలో వ్యవసాయం ప్రాముఖ్యత తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండలం రైతులు తప్పక సదస్ కు హాజరు కావాలని కోరారు.

## బ్యాంకింగ్ చట్టల సవరణ బిల్లు-2024 ఆమోదం

### కేంద్రప్రభుత్వానికిధన్యవాదములు -

### చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బ్యాంకింగ్ నిబంధనలలో గణనీయమైనా మార్పులకు ప్రతిపాదిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ చట్టాల(సవరణ ) బిల్లు -2024 కు ఆమోదం లభించింది. సవరణ బిల్లులో ప్రధానంగా బ్యాంక్ ఖాతాదారులు తమ సాధారణ అకౌంట్లతో పాటు ఫిక్స్ డ్ డిపాజిట్ ల కోసం ఇకపై నలుగురు నామినీలను ఎంచుకోవచ్చు .ఇప్పటివరకు బ్యాంక్ అకౌంట్ల కు ఒకరినీ మాత్రమే నామినిగా వీలు ఉండేది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో తలెత్తిన సమస్య కారణంగా ఖాతాదారుడు మరణించిన తర్వాత నిధుల పంపిణీ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు వీలుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ మార్పును తీసుకొచ్చింది. దీంతోపాటు బ్యాంకులో డైరెక్టర్ షిప్ హోదా కోసం కనీస వాటా పరిమితిని పెంచేందుకు బిల్లు ప్రతిపాదించింది. ప్రస్తుతం ఇది 5 లక్షలు ఉండగా, ఇది దాదాపు 60 ఏళ్ల క్రితం నిర్దేశించారు . తాజా బిల్లులో దీన్ని రూ. 2 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మన చట్టబుద్ధమైన ఆడిటర్ల వేతనాన్ని నిర్ణయించడంలో బ్యాంకులకు ఎక్కువ స్వేచ్ఛను ఇస్తుందని. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. అలాగే ఇక మీదట డిపాజిటర్లు నలుగురు ఎంచుకునేఅవకాశంఇస్తున్నామన్నారు.

# మార్కెట్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతానని మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 7 వ తారీకున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గారు హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పేట్ల శంకర్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్, పోలేపాక అంజయ్య, భాస్కర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ప్రజాపాలనపై కళాజాత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో ప్రజా పాలనపై బుధవారం కళాజాత కార్యక్రమం నిర్వహించామని బృందం ప్రతినిధి ఆకుల మహేందర్ తెలిపారు .ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీ లపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు విట్టల్ రెడ్డి, నాగరాజు, ప్రశాంత్ రెడ్డి, కాశిరాం, పోశెట్టి, సవిత, లతా, తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ యూనియన్ రాష్ట్ర కమిటీ లో బాన్సువాడ డివిజన్ వాసులకు చోటు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి పట్టణం డిసెంబర్- 1,2, - 2024 తేదీలలో జరిగినా ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర విద్యా మహా సభలలో ఎస్సీ ఎస్టీ యూఎస్ రాష్ట్ర కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. కామారెడ్డి జిల్లా బిర్కూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ యూ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ,రాథోడ్ సురేందర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఎంపీపీ ఎస్ కొమ్మలంచ ,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ లు గా ఎంపీపీ ఎస్ జక్కల్ దాని తండా ఉపాధ్యాయుడు పి. హిరాలాల్ లు ఎన్నికయ్యారు.రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి , ప్రధాన కార్యదర్శి శుభాన్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతకు సంపూర్ణ స్థాయిలో న్యాయం చేస్తూ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వెలుగు వీరన్న

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మోతె మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వెలుగు వీరన్న ఎన్నికైనట్లు ఒక ప్రకటన లో తెలిపారు బుధవారం మండల కేంద్రం గ్రామ నివాసి అయిన కుటుంబ తాతల తండ్రుల నుంచి కాంగ్రెస్ పార్టీ కి అంకితమై ఉన్నారని గడిసిన పది సంవత్సరాల క్రితం గ్రామ పంచాయితీ యస్టి రిజర్వేషన్ కావడం తో తన తల్లి వెలుగు రాములమ్మ ను సర్పంచ్ గా గ్రామ ప్రజలు గెలిపించారని తెలిపారు కాగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పని చేయడం తో నా పై నమ్మకం తో మండల యూత్ అధ్యక్ష అన్ లైన్ ఎన్నికలలో పాల్గొనగా సుమారు 740 ఓట్ల మెజారిటీతో గెలుపొందటం జరిగిందని తెలిపారు నా ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి కి జిల్లా యూత్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులకు మండల పార్టీ ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధ్యవాదములు తెలియజేశారు

# తుంగతుర్తి మండల కేంద్రంలో ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు

**నీ మరణం తెలంగాణ సహకారానికి బాటలు వేసింది**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎక్స్ ఎంపీపీ తాటికొండ సీతయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తెలంగాణ మలిదశ ఉద్యమం అమరవీరుడు శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిన ఉస్మానియా క్యాంపస్ విద్యార్థి ఉద్యమ ధీరుడికి గత నివాళి అర్పించిన బిఆర్ఎస్ మండల నాయకులు తాటికొండ సీతయ్య. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాంతాచారి నేను సైతం ప్రపంచానికి సమిధనొక్కటి ఆహుతి ఇస్తాను,అని మహాకవి శ్రీశ్రీ గారి మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి అగ్నికి ఆహుతి ఐయ్యి ఆత్మ బలిదానం చేసినటువంటి గొప్ప వ్యక్తిని తెలియజేశారు. ఉద్యమ నాయకుడికి జోహార్లు అర్పిస్తూ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్,ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న, కొండగడుపుల వెంకటేష్, వీరయ్య, వెంకటేష్, మనోజ్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. బాన్సువాడ గ్రామీణ మండలంలోని బోర్లం గ్రామంలో మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని ఆమె బుధవారం సందర్శించారు. విద్యార్థులతో సమస్యలపై సంభాషిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో చదువు ఒకటే మనకు సరైన స్థానంలో నిలబెడుతుందని అన్నారు. ఆమె వెంట పాఠశాల సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

# అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ దే

**బారాస రాష్ట్ర నాయకుడు రాజారామ్ యాదవ్....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ లకు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చామంటూ సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని బారాస రాష్ట్ర నాయకుడు రాజారామ్ యాదవ్ విమర్శించారు. బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు చనిపోతుంటే, ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రజా పాలన సంబరాలు జరుపుకుంటుందని దుయ్యబట్టారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికకు పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకునేందుకు ఈనెల తొమ్మిది వరకు గడువు ఉందని ఆయన తెలిపారు. పట్టభద్రులు తమ తలరాతలను మార్చుకునేందుకు సువర్ణ అవకాశం లభించిందని, దీనిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక గ్రంథాలయాన్ని స్థానిక బారాస నాయకులతో కలిసి సందర్శించి అక్కడున్న పట్టభద్రులతో ఇష్ట గోష్టిగా మాట్లాడి పట్టబద్రుల ఓటు నమోదు తో పాటు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మాజీ వార్డ్ సభ్యులు మోచి గణేష్, బారాస నాయకులు ఎర్రవటి సాయిబాబా, రమేష్ యాదవ్, గౌస్, బురిగారి మహేష్ ,శివ సూరి, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై విజయోత్సవల సాంస్కృతిక సారథి కళాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి మండలం. రామన్న గూడెం. గాజులగూడెం. దేవునిగుట్ట తండ. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు,రైతుకు రెండు లక్షల రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత కరెంటు,యువతకు ఉద్యోగాలు,ఇందిరా మహిళా శక్తి, క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు,గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు,ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ సెక్రటరీలు. వెంకటేశ్వర్లు. క్రాంతి కుమార్. సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష . గ్రామపంచాయతీ సిబ్బంది మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి ఎల్లమ్మచెరువు వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు సగానికిపైగా పూర్తయ్యాయని అన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన రోడ్డును రేపటి నుండి వినియోగంలోకి తీసుకువచ్చి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# స్వయంకృషితో ప్రతి ఒక్కరూ ఎదగాలి...

**అన్ని రంగాలలో మహిళలు రాణించాలి.. ఎమ్మెల్యే కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వయంకృషితో ప్రతి ఒక్కరూ ఎదగాలనీ పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలే అగ్రగామిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కె.పి.హెచ్.బి కాలనీ డివిజన్లో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ చైర్మన్ కుమారస్వామి సహకారంతో సెల్ వెల్ ఫౌండేషన్ సీఎండీ సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా టైలారింగ్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. టైలరింగ్ లో శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్నవారికి సెల్ వెల్ ఫౌండేషన్ వారు 125 మిషన్లు మంది మహిళలకు ఉచితంగా మిషన్లు అందిస్తామన్నారు. తమ వంతుగా 25 మందికి మిషన్లు అందిస్తామనీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గత సంవత్సరం శిక్షణ తరగతులు ఇప్పించి 5వేల మంది మహిళలకు టైలరింగ్ మిషన్లు అందించామని గుర్తు చేశారు. కుమారస్వామి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేపడతారని ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలాంటి సహకారం కావాలన్నా తమ వంతు సహాయం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి, సెల్వెల్ ఫౌండేషన్ చైర్మన్ సుబ్బారావు, ఉప్పల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# గురుకుల పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపిన బారాసశ్రేణులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని కోయగుట్ట బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం వెళ్లిన టిఆర్ఎస్ నాయకులను లోనికి అనుమతించకపోవడంతో, గేటు ముందు రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ లు స్థానిక బారాస శ్రేణులతో కలిసి బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,బారాస పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినదించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ వార్డ్ సభ్యులు మోచి గణేష్, స్థానిక బారాస నాయకులు ఎర్రవటి సాయిబాబా, రమేష్ యాదవ్ ,బు రి గారి మహేష్, శివ సూరి, చాకలి సాయిలు, ఆటో మౌలా, రమేష్ యాదవ్, తోపాటు బారాస నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# జెఎన్‌టియూ హెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల వాలిబాల్ జట్టు ఎంపిక

**ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ యన్ యస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీ లోని సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ జట్టును సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ యన్ యస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ప్రొఫెసర్ దిలీప్ మాట్లాడుతూ ఆటలు ఆడడం వలన మంచి స్నేహభావం పెరుగుతుందని సమాజంలో మంచి గౌరవం కలిగి ఉంటారని, అలాగే మన తల్లిదండ్రులను గురువులను గుర్తుపెట్టుకుని వాళ్ళని చివరి రోజులలో మంచిగా చూసుకోవాలని వారు కన్న కలలను నెరవేర్చాలని తెలిపారు. ఇక్కడ ఎంపికైన జట్టు డిసెంబర్ 18 నుండి 22 వరకు యూనివర్సిటీ ఆఫ్ కేరళలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీ బాల్ మెన్ ఛాంపియన్షిప్ లో పాల్గొనను%శీ%ది.. ఈ యొక్క సెలక్షన్లో విక్టరీ ప్లేగ్రౌండ్ వాలీబాల్ చీప్ కోచ్(ఎన్ ఎస్ ఐ ) వినోద్ కుమార్ వివిధ కళాశాల నుండి దాదాపు 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
05-12-2024


# కూకట్ పల్లిలో కాంగ్రెస్‌కు పెద్ద షాక్...

# బిఆర్ఎస్ లో భారీగా చేరికలు...

**బూటకపు కాంగ్రెస్ పాలనతో ప్రజలకు విసుగొచ్చేసింది:ఎమ్మెల్యే కృష్ణా రావు**



**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలు బూటకపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు తిరిగి మళ్లీ గులాబీ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్లో ఉద్యమకారులు శ్రీకాంత్, కూకట్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణతో పాటుగా 50 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో పేద ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన ఇప్పటివరకు పెన్షన్లు పెంచలేదని అందించాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా సంవత్సరం ముగిసిందని ప్రభుత్వం విజయోత్సవ సభలు చేసుకుంటున్నారు. ప్రజలకు ఏమి చేశారని ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని సంబరాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకొని ఉద్యమకారులు ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజుల్లో మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, పెద్ద భాస్కర్, సింగం శ్రీకాంత్ నరసింగ్ రావు , విష్ణు , రషీద్ రాము షాదుల్లా రవీందర్ బాలరాజు యాదవ్ రబ్బానీ నరేందర్ రెడ్డి సాజిద్ రాంబాబు బాల హరీష్ రావు , రోజా రామకృష్ణ గౌడ్ , కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, వెంకట్ రావు, షరీఫ్ హమీద్, కలీం, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాక్సింగ్ అండర్ 19 విభాగంలో ఎంపికైన విద్యార్థిని చందన

**అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**టైమ్స్ఆఫ్ వార్త–హనుమకొండ:**



జాతీయస్థాయి బాక్సింగ్ అండర్ 19 విభాగంలో విద్యార్థిని చందన ఎంపికయ్యారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో 14వ డివిజన్ ఎనుమాముల సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన యాట చందన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అండర్ 19 బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థిని చందనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు క్రీడా సామాగ్రితోపాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాగే పట్టుదలతో పోటీ చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లి ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని చందన ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు త్రికొవెల శ్రీనివాస్, యాట వీరస్వామి, డివిజన్ యూత్ నాయకులు నీలం రాజేష్, దేశరాజు వెంకటేష్, సంగరబోయిన రాజేష్ ఖన్నా, మండల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి క్రీడా కప్ 5 కె రన్ ను విజయవంతం చేయాలి

**టీపిసిసి అధికార ప్రతినిధి, ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్**

**టైమ్స్ఆఫ్ వార్త–మహబూబాబాద్:**



ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కె రన్ ను విజయవంతం చేయాలని టీపిసిసి అధికార ప్రతినిధి, మహబూబాబాద్ ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్ కోరారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా నేడు (గురువారం) ఉదయం మహబూబాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి క్రీడా కప్ 5 కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు, సామాజిక కార్యకర్తలు ప్రజలు అందరూ ఈ రన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుండి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం, వాకింగ్, జాగింగ్, పరుగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆరోగ్య తెలంగాణగా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అతి పురాతన హనుమాన్ వాడలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ముగిసిన కార్తీక మాసం పూజలు

**ఆంజనేయస్వామి, శివుడికి వివిధ రూపాల్లో నిత్యం భక్తులు నిర్వహిస్తున్న పూజలు**

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**





స్థాన దాన పూజలు, ఉపవాస వ్రతాలు, దీపారాధన, వనజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్య ఫలాలను ప్రసాదించే మహాన్వితమైన మాసం కార్తీక మాసం ముగిసి పువ్వ పంచమి సుబ్రహ్మణ్యం షష్టితో ప్రారంభమైంది. ఈ మాసంలో కూడా కార్తీకదీపాలను వెలిగించి నిత్యం పూజలు నిర్వహిస్తుంటారు. స్కంద పురాణంలో ఈ విధంగా పేర్కొన పడింది. నకార్తీక మాసము ఉన్న కృతనేన సమం యుగంనా పేద సదృశం శాస్తం న గగయ సమమ్అనగా కార్తీకమాసానికి సమానమైన మాసమే లేదు. సత్య యుగాలలో సమానమైన యుగమేది లేదు. వేద మూలాలలో సమానమైన శాస్త్రం ఏది లేదు, గంగానది వంటి ఇతర నది ఏమీ లేదు. శివుడికి ప్రీతిపాత్రమైన మాసాలలో ముగిసిన కార్తీ మాసం. ఈ మాసంలో భక్తకోటి యావత్ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి. కార్తిక మాసం అనంతరం పువ్వా పంచమి సుబ్రమణ్య షశితో భక్త కోటి జనం కార్తీక దీపాలు వెలిగించడం జరుగుతుంది. ఈ క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హనుమాన్ వాడ లో గత 70 దశాబ్దాల క్రితం నిర్మితమైన చారిత్రాత్మక ఆంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగింది. ఈ గుడిలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో కార్తీకమాసం ముగింపు సందర్భంగా ఆంజేయస్వామి, శివుడి అవతార స్వరూపుడైనా ఉమామహేశ్వర స్వామి దేవతమూర్తులకు భక్తులు నిత్యం శివుడి విగ్రహానికి వివిధ రూపాల్లో పూజలు నిర్వహిఒచ్చారు. నిత్యం అన్నదాన కార్యక్రమాలను నిర్వహి ఒచ్చారు. పురాణం ప్రకారం... శంఖాసూరుడు అనే రాక్షసుడు బ్రహ్మదేవుడు నుండి వేదాలను దొంగలించి పారిపోయాడు. అట్టి వేదాలు రాక్షసుడి చేతి నుండి జారి సముద్రంలో పడ్డాయి. దేవతలు వేదాలను రక్షించమని విష్ణువును వేడుకోగా అప్పుడు విష్ణువు మత్స్య వతారం అంటే చేపలు తీసుకొని వేదాలను రక్షించేందుకు నీటిలో ఉండిపోయాడు. అందుకే కార్తీక మాసంలో పవిత్ర నదులలో, చెరువులలో స్నానం ఆచరించే ఆచారం నాటి నుండి కొనసాగుతుంది. ఎందుకంటే ఈ మాసంలో విష్ణుమూర్తిని పూజించిన వ్యక్తులు మరణానంతరం వైకుంఠాన్ని పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.అందుకే విశేషంగా చారిత్రాత్మకమైన హనుమాన్ వాడ ఆంజనేయస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శివుని విగ్రహానికి వివిధ రూపాల్లో అలంకరించి నిత్యం భక్తులు కార్తీక మాసం పూర్తి అయ్యేంతవరకు భక్తి శ్రద్ధలతో దేవుడికి పూజలను ఘనంగా నిర్వహించారు.

# ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణలకు విస్తృత ఏర్పాట్లు..

**7న భువనగిరిలో ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల బృందంచే కళా ప్రదర్శన**

**రెవిన్యూ అతను కలెక్టర్ వీరారెడ్డి వెల్లడి**

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంవత్సరం పూర్తి చేసుకొంటున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలను నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ లు కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత ప్రభుత్వాధికారులతో సమన్వయ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం రెవిన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే అట్టహాసంగా ప్రజా కళాయాత్ర కార్యక్రమం నిర్వహించ ఉన్నామని తెలిపారు..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపైన కళాయాత్ర ప్రతినిధులు సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లా పర్యటించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 7న ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. వేదికను అందంగా, ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేయాలని, విద్యార్థులు, మహిళలు, యువతను సమీకరించాలని, కళా ప్రదర్శనలకు ఇబ్బంది తలెత్తకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, కళాకారులకు తగిన వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని అన్నారు.వేదిక వద్ద అవసరమైన పక్షంలో అత్యవసర సేవల కోసం వైద్య బృందం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమైనఅన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామాంజున్ రెడ్డి, భువనగిరి య పి డి ఓ, శ్రీనివాస్ ,జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, డి పి ఆర్ ఓ అరుంధతి, వైద్యా ఆరోగ్య అధికారి మనోహర్,ఎస్సీ, బీసీ, రెసిడెన్షియల్ జిల్లా అధికారులు, జయపాల్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యత కోసం కృషి చేస్తా

**ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతాం..**

**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు**

**టైమ్స్ఆఫ్ వార్త–వర్ధన్నపేట:**



మాదిగల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తానని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జన్ను రాములును ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు(మాస్) జన్ను రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని ఏబిసిడి వర్గీకరణ అమలయ్యేంత వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ప్రజాక్షేత్రం వైపు నిలబడతానని అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు చీటూరి ఏలియా, బిసి నాయకులు భాస్కర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బొక్కల ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ పాలనలో జోడెద్దులుగా అభివృద్ధి, సంక్షేమం

**సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన**

**టైమ్స్ఆఫ్ వార్త–హనుమకొండ:**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్దులుగా పయనింపజేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు. బుధవారం 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు రూ. 3కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. దశలవారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి కానీ, తన డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కనంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను మా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం అని దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ విక్టర్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్, సుభాకర్, యూత్ నాయకులు శివరాంకృష్ణ, బాబ్జి, నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
05-12-2024


# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం

**ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్**

**తెలంగాణలో ప్రజా పాలన కాదు దౌర్భాగ్యపు పాలన సాగుతుంది**

**ఇచ్చిన హామీలను మరిచి సంబరాలు చేసుకోవడమా**

**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**కాంగ్రెస్ పార్టీవి వారంటీలు లేని ఆరు గ్యారంటీలు**

**కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్**




టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేయడం పై ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. ఆటో కార్మికులకు రూ.12 వేలు, మహిళలకు రూ.2500, ఆసరా పెన్షన్ రూ.4000, వికలాంగులకు రూ.6000 అని ఇలా ఎన్నో అలవికాని హామీలను ఇచ్చి నేడు విస్మరించారని చెప్పారు. ఏం చేశారని ఉత్సవాలు చేస్తున్నారో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజాప్రతినిధి అనేది మరిచి ఇంకా పోలీస్ అధికారిగానే వ్యవహారిస్తున్నారని అన్నారు. కార్యకర్తలను సైతం గుర్తు పట్టలేని ఎమ్మెల్యే, పోలీస్ అధికారిగానే పని చేస్తూ కార్యకర్తలతో బిజినెస్ చేస్తున్నాడని ఆరోపించారు. పాలనను సైతం అధికారులను అడ్డుపెట్టుకొనే సాగిస్తున్నాడని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధి పనులకే కొబ్బరి కాయలు కొడుతు శంకస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ వ్యాపార సంస్థల నుండి మామూళ్లు వసూలు చేస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే నాగరాజు నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలి అనే ఆలోచన మరిచి స్వార్థ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరడుతూ ఎమ్మెల్యే ను గ్రామాల్లోకి రానీయకుండా తరిమికొడుతామని హెచ్చరించారు. బీజేపీ నాయకత్వంతోనే మామునూరు ఎయిర్ పోర్ట్ సాధ్యం అయిందని, కాంగ్రెస్ పార్టీ నేతలు తామే ఎయిర్ పోర్ట్ సాధించామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని సంబరాలు చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు. గడిచిన సంవత్సర కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాలను అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అబద్దపు ప్రచారాలు చేసి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమం ఏదని ప్రశ్నించారు. యువతకు నిరుద్యోగ భృతి, రైతులకు రైతు బంధు, రెండు లక్షల రుణమాఫీ, వృద్దులకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ వంటి ఏ హామీని అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని దౌర్జన్యపు పాలన అని అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని బ్లాక్ మెయిల్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని, విద్యా వ్యవస్థ విచ్చిన్నం అయిందని, మార్పు పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం కోసం ఏ హామీలను అమలు చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు ప్రజల పక్షాన నిబడుతామని ప్రజా పోరాటాలు చేస్తామని తెలిపారు. పదేళ్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని, ఎయిర్ పోర్ట్ కోసం కుడా గతంలోనే రైతులను తమ భూములు ఇచ్చేందుకు ఒప్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దమ్ముంటే ముప్పై రోజుల్లో రైతులను ఒప్పించి భూములను స్వాధీనం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తే మూడు నెలల్లోనే ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో విమానాలు ఎగిరేలా మేము చేసి చూపిస్తామన్నారు. కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని పీవీ నరసింహారావు ఓడిపోయిన తరుణంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయలేదని, కానీ నేడు ఇచ్చిన మాట ప్రకారం ప్రధాని మోడీ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. ఎన్నికల ముందే రూ.200 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి శంకుస్థాపన చేశామని, వాటినే తిరిగి ప్రారంభించి మేము నిధులు తెచ్చామని జబ్బలు చరుచుకోవడం సిగ్గుచేటన్నారు. విలీన గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేపించడం జరిగిందని, ప్రణాళికతో డబుల్ లైన్ రోడ్డు పనులు చేపించామన్నారు. సంక్షేమ పరంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదని, దౌర్భాగ్యమైన పాలనతో యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రజా సమస్యల పట్ల ప్రశ్నిస్తాముని తెలిపారు. గురువారం ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయం నుండి మడికొండ వరకు యాత్ర ముగింపు సందర్భంగా భారీ బైక్ ర్యాలీ చేపడుతున్నామని, 2000 మందితో చేపడుతున్నామని, అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పేందుకు బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు. వారంటీ లేని ఆరు గ్యారంటీలు ఇచ్చిందన్నారు. సంవత్సరంలోనే లక్ష కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర కో ప్రముఖ్ బన్న ప్రభాకర్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, నాయకులు తిరుపతి రెడ్డి, కుందూరు మహేందర్ రెడ్డి, జడ సతీష్, పట్టాపురం ఏకాంతం గౌడ్, రాయపురపు కుమార స్వామి, యాత్ర జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కొండేటి సత్యం, మహేష్, నాంపల్లి యాకయ్య, ఐత రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పత్రి భాను ప్రసాద్ విజయం

**బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**



టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పత్రి భాను ప్రసాద్ ఘన విజయం సాధించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పత్రి భాను ప్రసాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో వర్ధన్నపేట మండలంలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను ప్రసాద్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ, నాయకులు శ్రీపాద సతీష్, బండారి సతీష్, మహిళా నాయకురాలు తీగల సునీత, నాంపల్లి రవీందర్, సిలువేరు శ్రీధర్, విలాసారాపు వెంకట్, షబ్బీర్, తూల్ల రవి, అన్వర్, బెజ్జం పాపారావు, సూరారాపు నిరంజన్, కొండేటి సుధాకర్, కొండేటి మధుకర్, తుమ్మల యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పులపై అడ్డగోలు అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి)..

హరీష్‌రావుపై తప్పుడు కేసు పెట్టారని, అలాంటి కేసులకు తాము భయపడబోమని అన్నారు. రాహుల్ గాంధీకి లేఖ రాయబోతున్నా : తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అప్పుల గురించి కాదు..హామీల గురించి మాట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. సీఎం రేవంత్ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నిత్యం అప్పులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఏడాది పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై త్వరలో రాహుల్ గాంధీ కి లేఖ రాస్తానని ప్రకటించారు. రేవంత్ రెడ్డి బండారం మొత్తం బయటపెడతానని కీలక వ్యాఖ్యలు చేశారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు ఇద్దరు తప్ప ఎవరూ బాగుపడలేదని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణ రైజింగ్ కాదు..రేవంత్ బ్రదర్ రైజింగ్ అని అన్నారు. కేసీఆర్ మీద కోపంతో చరిత్రను చెరిపేస్తున్నారు : కేసీఆర్ మీద కోపంతో చరిత్రను చెరిపేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవులు, కళాకారులు సాహితీవేత్తలకు పెద్దపీట వేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ఆయా ప్రాంతాల దేవుళ్ల పేర్లు పెట్టామన్నారు. కొత్త జిల్లాలకు ప్రొఫెసర్ జయశంకర్, కొమురం భీం పేర్లను పెట్టుకున్నామని పేర్కొన్నారు. సింహాలు తమ గాథ చెప్పుకోకపోతే వేటగాళ్ల పిట్ట కథలే సత్యాలు అవుతాయన్నారు. యుద్ధంలో గెలిచిన వాడే పరాజితుల చరిత్రను చెరిపేస్తారని.. ప్రస్తుతం రాష్ట్రంలో అదే జరుగుతోందని ఆక్షేపించారు. కేసీఆర్ మీద కోపం, అక్కసుతో చరిత్రను చెరిపేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ చేసిన అద్భుతమైన పనులు గురించి రేవంత్ రెడ్డి ఎన్నడూ మాట్లాడరని అన్నారు. మూర్తీభవించిన తల్లిలా తెలంగాణ తల్లిని ఉద్యమ సమయంలో రూపొదించారని, తమ నాయకుడి మీద ఆక్రోశంతో నేడు ఆ తల్లి రూపాన్నే మార్చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 2023లో రెవెన్యూ మిగులు రూ.5944 కోట్లుగా ఉందని చెప్పారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంటే చూపించాలని, నిరూపిస్తే అది రేవంత్ కే రాసిస్తానని కీలక ప్రకటన చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్ఠించిన భారతమాత రూపాన్ని వాజ్ పేయి అధికారంలోకి వచ్చాక మార్చలేదన్నారు. దేశంలో ఎన్నోచోట్ల అధికార మార్పిడి జరిపినప్పటికీ ఆయా రాష్ట్రాల విగ్రహాల రూపును మార్చలేదన్నారు. తెలంగాణ తల్లి రూపును మాపే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలన్నారు. అధికారం ఉందని పోలీసు బలగాల మధ్య మీ నాటకాలు కొంతకాలం మాత్రమే సాగుతాయని, కానీ ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. అంబేద్కర్ సచివాలయం గురించి, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని 2007 ఉద్యమ కాలంలో రూపొందించినట్లు చెప్పారు.

## భూప్రకంపనలు..

మొదటి పేజీ తరువాయి)..

ములుగు జిల్లా ఏజెన్సీలో ఉదయం రెండు సెకండ్లపాటు భూమి స్వల్పంగా కంపించింది. తాడ్వాయి, మేడారం, కాటాపూర్, రంగాపూర్ బీరెల్లి తదితర అన్ని గ్రామపంచాయతీల్లో, సరిహద్దు మండలాల్లో కూడా ప్రకంపనలు వచ్చాయి. ప్రజలు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. కాగా, జిల్లాలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.35గా నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. 20 ఏండ్ల తర్వాత తెలంగాణలో ఇది బలమైన భూకంపం అని తెలిపింది. ఏజెన్సీవ్యాప్తంగా ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ఏపీ సెంటర్ నివేదికను పరిశీలి ంచగా.. భూమి లోపల 40 కిలోమీటర్ల నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు వెల్లడించారు. మేడారం సమ్మక్క సారలమ్మ, పగడిద్దిరాజు, గోవిందరాజు వనదేవతల దర్శనం అనంతరం జిల్లా కలెక్టర్ మేడారంలోని అమ్మవార్ల పూజారులతో సమావేశమయ్యారు. ఆగస్టు 31న దట్టమైన అటవీ ప్రాంతంలో వేలాది చెట్లు నేలమట్టం కావడానికి, ఈ భూకంపానికి ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. భూమిలో జరిగిన కొన్ని చర్యల వల్ల భూకంపం వస్తుందని చెప్పారు. ఉదయం 7 గంటల 27 నిమిషాల సమయంలో 6 సెకండ్ల నుంచి 8 సెకండ్లపాటు భూకంపం వచ్చిందని తెలిపారు. ఉత్తర తెలంగాణలోని గోదావరి పరివాహక జిల్లాల్లోనూ భూకంపం సంభవించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు ప్రవహిస్తున్న గోదావరి తీరంలో స్వల్పంగా భూమి కంపించినట్టు సమాచారం. హన్మకొండ జిల్లాలోనూ భూమి కంపించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 నుంచి 5 సెకండ్లపాటు 10 నిమిషాల్లో 3 సార్లు భూమి కంపించింది. తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.3 పాయింట్స్‌గా అధికారుల అంచనా వేశారు. భూమి లోపల 40 కి.మీ నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు తేల్చారు. చిట్యాలలో 2 సెకన్ల పాటు భూమి కంపించిందని ప్రజలు తెలిపారు. ఒక్కసారిగా బారీ శబ్దాలు రావడంతో జనాలు భయంతో ఇంటి నుంచి బయటికి పరుగులు తీశారు. నకిరేకల్‌లో పది నిమిషాల్లో మూడుసార్లు ప్రకంపనల జరిగాయి. ఇంట్లో ఉన్న వంట సామగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు చిందరవందరగా పడిపోయాయి. యాదాద్రి జిల్లాలో మోత్కూర్, అర్వపల్లిలో కొన్ని క్షణాల పాటు భూమి కంపించింది.

## అంగన్వాడీ చిన్నారులకు యూనిపామ్ ల పంపిణీ



టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 9వ వార్డ్ లోని అంగవాడి కేంద్రంలోనీ చిన్నారులకు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ చిన్నారులకు యూనిపామ్ లు, టీహెచ్ఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రామకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బాలామృతం పోషకాలతో కూడుకున్నదని చిన్నారులకు సుచికరమైన నాణ్యమైన భోజనం, పోషకహారం వలన పిల్లలు ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ రాజేశ్వరి, ఆయా ఎల్లమ్మ, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో 55 వేల ఉద్యోగాలిచ్చాం

మొదటి పేజీ తరువాయి)..

కోకాకోలా ఫ్యాక్టరీ తీసుకువస్తామన్నారు. గత ప్రభుత్వం సమస్యలపై ఇందిరా చౌక్ వద్ద ధర్నాలు చేయకుండా తాళం వేస్తే తాము తెరిపించామన్నారు. కొంత మంది నిరుద్యోగులు అశోక్‌నగర్, రాంనగర్ చౌరస్తాలో ధర్నా చేస్తే గాంధీభవన్‌కు పిలిపించి మాట్లాడామన్నారు. దొరలు, పెత్తందారులకు మాత్రమే ప్రవేశం ఉండే ప్రగతి భవన్‌ను జ్యోతిభా పూలే ప్రజాభవన్‌గా పేరు మార్చి ప్రజల నుంచి రెండు రోజులు విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. కవిత ఉద్యోగం ఊడితే వెంటనే ఎమ్మెల్సీ, వినోద్‌కు మరో ఉద్యోగం ఇచ్చారని, ఇందుకోసమేనా తెలంగాణ తెచ్చుకున్నది? ఒక్క కుటుంబం కోసమేనా? అనే విషయంపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు ప్రజలనుంచి విశేష స్పందన

**- తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం**

**- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ కట్రం స్వామి దొర**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని టిడిపి అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో కట్రం స్వామి దొర పాల్గొని సభ్యత నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉధృతంగా సాగుతుందన్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో సభ్యత నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. జాతీయ అధ్యక్షులు కూడా పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవాలనే ఉద్దేశంతో సభ్యత నమోదు కార్యక్రమంలోనే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కూడా కల్పించడం జరిగిందన్నారు. నేడు జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలన ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు కూడా సభ్యత్వ నమోదుకు ముందుకు వచ్చి తమ పేరు నమోదు చేసుకుంటున్నారని. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుదుమూరి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066